
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 25 అక్టోబర్ 2025 4 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# ముగిసిన వైన్స్ టెండర్లు..

**- భీమ్‌గల్ సర్కిల్ పరిధిలో 369 దరఖాస్తులు**

**- రిజర్వేషన్ వర్గాలతో ఒప్పందాలు...?**

**- 27న లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు**

**సూర్య,భీమ్‌గల్**



తెలంగాణలో కొత్త మద్యం షాపుల (2025-27) లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ గురువారంతో ముగిసింది.భీమ్‌గల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 12 షాపులకు గాను 369 దరఖాస్తులు వచ్చినట్లు సి.ఐ వేణుమాధవ్ రావు తెలిపారు. ఇక భీమ్‌గల్ మండల పరిధిలో నాలుగు మద్యం షాపులకు గాను 129 దరఖాస్తులు వచ్చాయి, దీంతో ప్రభుత్వానికి మూడు కోట్ల 87 లక్షల రూపాయలు( నాన్ రిఫండేబుల్) రుసుము రూపంలో ఆదాయం వచ్చింది.గతంలో (2023- 2025) నవంబర్ 30 రెండు లక్షల రుసుముకు గాను కూడా ఇంతే దరఖాస్తులు రావడం గమనార్హం .అయితే ఈ సారి అదే రెండు సంవత్సరాల గడువుకి రూ.3 లక్షలకి రుసుముకి పెంచిన కూడా మద్యం వ్యాపారులు ముందుకువచ్చారు. దీంతో గతంతో పోలిస్తే (మిగతా 2లో)

## రైతులను కన్నీరు పెట్టిస్తున్న

# అకాల వర్షం

**సూర్య,లింగంపేట్**

అకాల వర్షాలతో కన్నీళ్లె మిగులుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లింగంపేట్ మండలంలోని భవానిపేట్, మోతే,పోల్కంపేట్, లింగంపేట్, పరుమల్ల శెట్పల్లి,అయ్యపల్లి, కోమట్పల్లి,పోతాయిపల్లి,కన్నాపూర్, గ్రామాలతోపాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద,రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం తడసిపోవడంతో



రైతులు బిక్కుబిక్కుమంటున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని వరుణ దేవుడు కరుణించడం లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరారు.





# మహిళలకు సముచిత న్యాయం

**- రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

**సూర్య బాన్సువాడ రూరల్**

రాష్ట్రంలో మహిళలకు సముచిత న్యాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఎస్ డీఎఫ్ నిధుల రూ. 19 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా మండలి భవనాన్ని అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త భవనం మహిళా సంక్షేమ కార్యక్రమాలు, స్నేహ సమూహ సమావేశాలు, సామూహిక కార్యక్రమాలకు ఉపయోగపడతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్వల కృష్ణారెడ్డి, రవీందర్, ఖలేక్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను

# సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎలాంటి సాగు నీటి సౌకర్యం లేని నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు సాగు నీటిని అందించేందుకు ఉద్దేశించిన ఈ రిజర్వాయర్ నిర్మాణం ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, నిర్మాణ పనుల విషయంలో ఎదురవుతున్న అడ్డంకులు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్, తాజాగా శుక్రవారం మరోమారు క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. బండ్ నిర్మాణం నిమిత్తం సరిహద్దు ప్రాంతాల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులతో పరిశీలన జరిపారు. వాహనాలు వెళ్ళేందుకు వీలు లేకపోవడంతో కాలి నడకన వాగులు, కొండలను దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుండి ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్‌లో పొందుపర్చిన జిల్లా అటవీ సరిహద్దు (మిగతా 2లో)

# మహిళ దారుణ హత్య..

**- పెట్రోల్ పోసి తగలబెట్టిన ఆనవాలు..**

**సూర్య- నవీపేట్**



మండలంలో దారుణం చోటుచేసుకుంది. వీర హనుమాన్ ఆలయం వద్ద నాగేపూర్ శివారులోని నిజాంసాగర్ ఉపకాల్వ పక్కన పెట్రోల్ పోసి తగలబెట్టిన ఆనవాలుతో కూడిన మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై తిరుపతి ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్కాడ్ తో తనిఖీలు చేపట్టారు. మృతురాలు మద్దెపల్లి కి చెందిన శ్యామల లక్ష్మి ఏ బిదిరెల్లి బుజ్జి (47)గా పోలీసులు గుర్తించారు. బుధవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన గున్నల లింగవ్వ, పద్మతో కలిసి ఇంట్లో నుండి బయలుదేరి గురువారం ఫకీరాబాద్ కు చెందిన మరో మహిళతో మృతిచెందిన శ్యామల ఉన్నట్లు స్థానికుల సమాచారం. అదే రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో దారుణ శ్యామల హత్యకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు మా అక్కను గురువారం రాత్రి దారుణంగా హత్య చేసి పెట్రోల్, పోసి తగలబెట్టారని చెల్లెలు శ్యామల పోసాని ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మారం చేసిన పోలీసులు శ్యామలతో కలిసి వెళ్లిన మహిళలు విచారిస్తున్నట్లు సమాచారం.



# ముగిసిన వైన్స్ టెండర్లు....

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది.

**-రిజర్వేషన్ల వర్గాలతో ఒప్పందాలు....?**

వ్యాపారులతో పాటు రాజకీయ నాయకులు,శ్రీమంతులు,యువకులు కూడా మద్యం షాపులను దక్కించుకునేందుకు రంగంలోకి దిగినట్లు మండలంలో చర్చ జరుగుతుంది.భీమ్‌గల్ మండల పరిధిలో 4 మద్యం షాపులకు గాను మూడు షాపులు రిజర్వ్ అవ్వడంతో సంబంధిత రిజర్వేషన్ కలిగిన వారితో మద్యం వ్యాపారులు దరఖాస్తులు వేయించినట్లు, లాటరీలో ఎంపికైతే సంబంధిత వ్యక్తి తమ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించకుండా ముందుగానే ఒప్పందాలు చేసుకున్నట్లు మండలంలో చర్చ జరుగుతుంది.అయితే రిజర్వు కేటగిరిల్లో మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసేందుకు తమకు అనుకూలంగా ఉన్న వారినే ఎంచుకుంనట్లు ప్రచారం జరుగుతుంది.వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లాటరీలో దుకాణం దక్కించుకున్న వారే మద్యం దుకాణం నిర్వహించాలి. బినామీలు దుకాణం నిర్వహించకూడదని నిబంధనలు స్పష్టం చేస్తున్నా గత ఏడాది పలుచోట్ల గుడ్‌విల్ ఇచ్చి షాపులు నడిపించిన ఉదంతాలు విదితమే.

**- 27 న లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు...**

ఈసారి మద్యం షాపుల కేటాయింపును పారదర్శకంగా నిర్వహించడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంది. దరఖాస్తుల పరిశీలన పూర్తయిన అనంతరం అక్టోబర్ 27న లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు జరగనుంది. ఈ లాటరీ కార్యక్రమాన్ని సంబంధిత జిల్లా కేంద్రంలో ప్రజల సమక్షంలో, వీడియో రికార్డింగ్ సహితంగా నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### - వైస్ చైర్మన్ రామచందర్

**సూర్య- నవీపేట్**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జంగిటి రాంచందర్ అన్నారు. మండలంలో గల నందిగాం గ్రామంలో శుక్రవారం ఆయన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 2389 సాధారణ రకానికి 2369 పొందాలని సూచించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. నాణ్యత పరిమాణాలకు అనుగుణంగా తేమ 17 శాతం మించకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు పేరుట కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షురాలు సావిత్రి, వివోఏ రూప, సంజీవ్, పెద్దోళ్ళ పోశెట్టి, లింగారావు, పుట్టి పోశెట్టి, రవి, ప్రకాష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులకు ఇబ్బంది

**సూర్య- నవీపేట్**

మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కురిసిన వర్షానికి రోడ్లపై, కొనుగోలు కేంద్రాల కల్లాలలో ఆరబోసిన వరి ధాన్యం వరద నీటికి కొట్టుకు పోయింది. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఆర్థికంగా నష్టం కలుగకుండా. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం నిర్వహణ

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మం స్వామి గారి ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాడం జరిగిందని, సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం స్వామివారి సుప్రభాత సేవ . పంచామృత అభిషేకం, గణపతి పూజ,సత్వి పుణ్యవచనం అలాగే గ్రామం నుండి స్వామివారిని గుట్టపై తీసుకువచ్చి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. పాడిపంటలు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారికి భక్తులు, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకట బుచ్చన్న,తహసీల్దార్ జి.ప్రసాద్ దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘము అధ్యక్షులు బి నరేష్. కార్యదర్శి ఎస్ సుమన్. క్యాషియర్ బి లింగయ్య. సంఘం సభ్యులు నరసయ్య, గోవర్ధన్,అనిల్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ నాయకులు కేకే.మహేందర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలు హైదరాబాద్ లోని హిమాయత్ సాగర్ లో గల ఆనంద కన్వెన్షన్ లో జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## లింగంపేట్ సంతాలో పోలీస్ నిఘా

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సంతాలో ఎస్సై దీపక్ కుమార్ పోలీస్ నిఘా ఏర్పాటు చేశారు.సంతాకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కూరగాయలు,నిత్యవసరాల సరుకులు, కొనేందుకు అధిక సంఖ్యలో వస్తారు.సంతాలో ఎలాంటి దొంగతనాలు,చైన్ స్నాచింగ్, మొబైల్, దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎస్సై పోలీస్ పహారా ఏర్పాటు చేశారు.ఈ పహారలో పోలీసులు లక్ష్మణ్,జవ్వినాయక్,మురళి,రవి, పాల్గొన్నారు.

## "49 వైన్స్ లకు గాను 1502 దరఖాస్తులు."

### - రికార్డు స్థాయిలో ఎక్సైజ్ కు రెవెన్యూ.

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలో మొత్తము 49 వైన్ షాపులకు గాను బుధవారం 23వ తారీకు చివరి నాటికి 1502 దరఖాస్తులు వచ్చాయని జిల్లా సూపరిండెంట్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలియజేశారు, అదేవిధంగా గతంతో పోలిస్తే 2023-25 సంవత్సరాలకు గాను 49 వైన్స్ లకు సుమారు2204, 2 రెండు లక్షల రుసుముతో 44 కోట్ల 8 లక్షల రూపాయల రాబడి ఎక్సైజ్ శాఖకు రావడం జరిగింది, అదేవిధంగా 2025 -27 సంవత్సరానికి గాను కామారెడ్డి జిల్లా మొత్తానికి 49 షాపులకు గాను 1502 ఒక్క అప్లికేషన్ 3 లక్షల తో 45 కోట్ల ఆరు లక్షల రూపాయల రెవెన్యూ రాబడి రావడం జరిగింది. అంటే సుమారు ఒక కోటి రూపాయల అదనపు ఆదాయం ఈ దఫా రావడం రికార్డు స్థాయిలో నమోదయింది. ప్రభుత్వం అనుకున్న దానికన్నా లక్ష్యాన్ని దాటినట్టుగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు . 49 షాపుల గాను 1502 దరఖాస్తులు రాగా లక్కీ డ్రాలో ఆ లక్కీ విన్నర్స్ ఎవరో అని ఎదురు చూస్తున్నారు ఆశావాహులు.

## సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాన్ని పరిశీలించారు. హద్దుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో హద్దులను పక్కాగా నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఆటంకాలు ఉత్పన్నం కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ, పనులు వేగంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతను పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, ఆరోగ్య సిబ్బంది వివరించారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే సంద ర్భంగా మండల వైద్యాధికారి హేమీమా ఆదేశా ల మేరకు అన్ని గ్రామా లలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు పరిసరాలపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు ఉంటే తొలగింపజేశారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్ర మంలో వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికా రి వెంకటరమణ, ఆరోగ్య సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఫార్మసిస్ట్ స్వామి, ఏఎన్ఎంలు హేమ లత, మంజుల, యశోద, మాధవి, యాదమ్మ, శ్యామల, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, సామాజిక శాస్త్రాల మరియు ఎన్ఎస్-ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఐక్యరా జ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని (అక్టోబర్ 24) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణలో, ఆయుధాల నియంత్రణలో, మూడో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో, అంతర్జాతీయ సంబంధాల్లో, ఐక్యరాజ్యసమితి పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు .అదేవిధంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్ , హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ ఐక్యరాజ్య సమితి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య వేల్పూర్**

మండలంలోని పచ్చలనడుకూడా ,వాడి గ్రామాలలోని మంజూరైన ఇందిరమ్మ గృహాలను నిర్మాణ పనులను మండల పంచాయతీ అధికారి సాయిలు పరిశీ లించారు. ఇందులో భాగంగా లబ్ధిదా రులకు పలు సూచనలు చేస్తూ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసు కోవాలని పూర్తయిన వెంటనే తెలియజేస్తే బిల్లులు మంజూరుకు అవకాశముంటుందని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కారోబార్లు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

## - TUCI డిమాండ్ -మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా, - కమీషనర్ గారికి వినతిపత్రం

**సూర్య ఇందూర్**

మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (TUCI) ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/-, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో



కేవలం 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ డ్రైవర్లకు మేడే కానుక 1000 రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు, షూస్, టార్చ్ లైట్స్, ఆప్రాన్స్, మాస్కులు, సబ్బులు, నూనెలను అవుట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి, నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వా లన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే.రాజేశ్వర్, కిరణ్, ఎన్.రవికుమార్, కే.శివకుమార్, నాగ రాజు, శంకరయ్య, గంగాధర్, శాంతి కుమార్, శ్రీధర్, సైదులు, యాదమ్మ , లక్ష్మి, శైలజ, సుజాత, నీల, నవనాథ్, రాజు, హనుమంతు, నరేష్, నవీన్, వెంకటి లక్ష్మి, సుశీల మమత, రమేష్, ప్రశాంత్, లక్ష్మి, భరత్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టిన కౌసల్య దేవి ఫౌండేషన్ సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో ఆగస్టు 27వ తేదీన కురిసిన అతి భారీ వర్షాలకు స్థానిక పెద్దమ్మ ఆలయ సమీపంలో రోడ్లు కొట్టుకుపోయి భారీ నష్టం సంభవించింది. రోడ్లు ధ్వంసమై ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబచ్చగారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి శుక్రవారం రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. తన సొంత 50 వేల రూపాయల నిధులతో ఆలయ పరిసర ప్రాంతాలలో మొరంతో గుంతలను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను తన సొంత నిధులతో పరిశుభ్రం చేయించిన కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జ్ఞాన ప్రకాష్ రెడ్డిని ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు బండి రాములు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కౌసల్యా దేవి ఫౌండేషన్ సభ్యులు డప్పు రవి, పొట్టి గిని శంకర్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం

**సూర్య వేల్పూర్**



హ్యూమన్ రేట్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు శుక్రవారం నిజామాబాద్ లోని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశం నిర్వహించనున్నట్లు దీనికిగాను హ్యూమన్ రైట్స్ మెంబర్లు ప్రతినిధులందరూ అందరూ ఈ సమావేశానికి హాజరు కావాల్సిం దిగా స్టేట్ వర్కింగ్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ తెలిపారు. సమాజంలో మానవ హక్కులకు భంగం కలిగించే విధంగా చేసే కార్యక్రమాలను అన్నిటిపై కా ర్యాచరణ రూపొందించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామాల్లో గ్రామా భివృద్ధి కమిటీల ఆగడాలను నిర్మూలించే అంశాలపై చర్చ గోష్టి నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఒక్కో సమస్యపై అంశాన్ని లేవనెత్తి ప్రజల ముందుకు వెళ్ళడమే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ మాలపు నారాయ ణ, లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ దేశ్పాండే అనంతరావు, జిల్లా ప్రెసి డెంట్ బోయిని శ్రీధర్, జిల్లా పీఆర్వో గాదారి లింగం, జిల్లా వైస్ చైర్మన్ సాయి కిరణ్ గౌడ్ ,జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ కొక్కు రాజేంద్రప్ర సాద్, రూరల్ చైర్మన్ పిప్పరి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ పరిధిలో రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవితేజ బెస్ట్ ఆఫ్ ఓనర్ గా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మరియు రంజిత్ సింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలలోపు శిశువు ఊళ్ళో చుక్కలు వేసుకోవాలని ప్రపంచంలోనే పోలియో చుక్కలు వేసుకునడంలో భారతదేశం ముందుందని ప్రతి సంవత్సరము అక్టోబర్ 24 వ తారీఖున చుక్కల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని అందుకే ప్రపంచ పోలియో దినోత్సవాన్ని అక్టోబర్ 24 తేదీన నిర్వహిస్తారని అతిథులు తెలియజేశారు ఈ సందర్భంగా పోలియో వ్యాధిని నిర్మూలించాలని వీఆర్కె కాలేజీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి , పోలియో వ్యాధిని నిర్మూలించడంలో భారతదేశం 2014 నుండి ప్రథమ స్థానంలో ఉందని తెలియజేశారు.

## వృద్ధుల, దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**




మహిళా సమైక్య ఆధ్వర్యంలో నూతనంగా కిశోర బాలికల, వృద్ధుల, దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలని, ఐకెపి ఎపిఎం సాయిలు చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెస్ ఆర్థిక లావాదేవీలు, సిఐఎఫ్ ఋణల మంజూరు, బ్యాంకు లింకేజీ రుణాలు,స్త్రీనిధి రుణాల రికవరీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం విండో సొసైటీ డైరెక్టర్ బచ్చాగారి నర్సింలును మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం పరామర్శించారు. నర్సిం లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన విష యాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మె ల్యే ఆయన ఇంటికి వెళ్లి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి వేణు, అందే మహేందర్ రెడ్డి, దాయారి సాయి రెడ్డి, సరస్వతీ ప్రభాకర్, వెంకన్న గారి బసవయ్య, తాటికొండ బాబు, రవి ఉన్నారు

## వరి కొయ్యలను కాల్చడం జరిగే నష్టాలు

**సూర్య వేల్పూర్**



రైతులు వరి పంటను కోసిన అనంతరం వరి కొయ్యల అవశేషాలను కాల్చడం ద్వారా అపారమైన నష్టాలు ఉంటాయని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. నైట్రోజన్, పాస్ఫరస్ ,పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోతాయని భవిష్యత్తులో పంటల కోసం భూమిలో ఉండకుండా పోతుంది అన్నారు . వాయుమాలిన్యం ఏర్పడి ఊపిరితిత్తుల సమస్యలకు దారితీస్తుంది అన్నారు. వరి కొయ్యలు కాల్చేటప్పుడు కాలనీ కొయ్యలు లో అవశేషాలు లో కీటకాలు మరియు వ్యాధులకు నివాసాలుగా మారుతాయి. మట్టిలోని సూక్ష్మజీవాలు దెబ్బతిని భూమి సంతులనం కోల్పోతుందని అన్నారు .వరి కొయ్యలు కాల్చడం వల్ల మట్టిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి భవిష్యత్తు పంటలకు ఎక్కువగా నీరు అవకాశం అందించే అవకాశం ఏర్పడుతుందని కావున ప్రతి రైతు వరి కోతలను కాల్చకుండా దమ్ము చక్రాలు చేసేటప్పుడు సరైన మార్గంలో భూమిని దమ్ము చేసినట్టయితే భూమిలో కలిసిపోతాయని భూమికి పోషక పదార్థాలు అంది తద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయని సూచించారు.

## మహారాష్ట్ర నుంచి వస్తున్న ధాన్యం లారీ పట్టివేత

**సూర్య బోధన్**

మహారాష్ట్ర నుంచి ధాన్యాన్ని తెలంగాణకు తీసుకొస్తున్న లారీని సాలూరా మండల సరిహద్దులో రూరల్ పోలీసులు పట్టుకున్నారు. మంజీరా సరిహద్దులో పంట సాగుచేస్తున్న రైతులు కొనుగోలు కేంద్రం వద్ద అధిక ధర వస్తుందని తీసుకొస్తున్నట్టు సమాచారం. వర్ని గ్రామానికి చెందిన ఓ రైతు ధాన్యం తీసుకువస్తుండగా పట్టుకున్నారు. రూరల్ పోలీసు స్టేషన్‌కి తరలించారు. సివిల్ సప్లయి, అదికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది.


## ఆలయంలో చోరీ

**సూర్య మాక్లూర్**

మండలంలోని గంగారమంద గ్రామ శివారులో గల శ్రీ లలితత్రిపుర సుందరి దేవి ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. అమ్మవారి బంగారు నగలు రెండు తులాలు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ రెండవ మాజీ ఎంపీటీసీ గోల్కొండ మంజుల రాములు దంపతుల కుమారుడు రమేష్ వివాహం సుస్మిత జో శుక్రవారం సదాశివ్ నగర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కోడూరి సాయగౌడ్, సరస్వతి ప్రభాకర్, నాయకులు తునికి వేణు, అందే మహేందర్ రెడ్డి, సత్తూరి రాజలింగం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు

# ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

## -ముత్యాల సునీల్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని ప్రతి గ్రామంలో పేదవారికి గృహ నిర్మాణం సొంతింటి కల నెరవేర్చుకోవడానికి కాంగ్రెస్ ఇండ్లు మంజూరు చేసిందని దీనిలో భాగంగా మంజూరైన గృహాలు త్వరితగతన పూర్తవుతున్న సందర్భంగా పేదవాడి కళ సహకారమవుతున్న దృష్ట్యా ఇది సంతోషదాయక విషయమని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు .వేల్పూర్ మండల కేంద్రంలోని నందిపేట భూపాల్ అనే వారి ఇందిరమ్మ ఇల్లు పూర్తయినా వేల మొట్ట





మొదటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ముత్యాల సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడం చాలా ఆనందదాయకమైన విషయమని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం 70 సంవత్సరాల నుంచి పేద వారికి సొంతింటి కల నిర్మాణానికి ఎప్పుడు నిధులను మంజూరు చేస్తూ నిర్మాణాలను కొనసాగించిందని ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేరిచేలా సహకారం అందించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఎప్పుడు హృదయానికి హత్తుకుని ఉంటుందని అన్నారు. లబ్ధిదారుల ముఖంలో చిరునవ్వు చూస్తుంటే ఇందిరమ్మ కళ నెరవేరినట్టుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు త్వరిత గతిన ఇందిరమ్మ గృహాలను పూర్తి చేసుకొని తమ యొక్క కలలను నెరవేర్చుకోవాలని అన్నారు త్వరితగతిన బిల్లులను కూడా మంజూరు చేస్తుందని సమయం మించి పోకుండా గృహాలను పూర్తి చేసుకోవాలని సూచించారు అనంతరం లబ్ధిదారులు ముత్యాల సునీల్ రెడ్డికి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్ డైరెక్టర్లు గౌరాయి నరేందర్, రాజేందర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, నాయకులు హరికిషన్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సతీష్ గౌరాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మార్పు ప్రజల కోసమా..! స్వార్థ రాజకీయాల కోసమేనా..!

## - రాజకీయ లబ్ధి కోసం పోచారం పార్టీ మార్పు. - మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**సూర్య బాన్సువాడ.**

నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం కాదు,కేవలం తన రాజకీయ లబ్ధి,స్వార్థ ప్రయోజనాల కోసమే పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారారని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డిగోవర్ధన్ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రజల కోసం పార్టీ మార్చాడని చెబు తున్న పోచారం నిజానికి తన పదవిని కాపాడుకునేం దుకే పార్టీమారారని మండిపడ్డారు.ప్రజల సమస్యలతో సీఎం వద్దకు వెళ్లాలంటే పార్టీ మారాలా,ఇది ప్రజా స్వామ్య ధిక్కరణ కాదా అని గోవర్ధన్ ప్రశ్నించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసంచేసిందని,ఎన్నిక ల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదు, రైతుబంధు నిలిపివేసింది, రైతులను నిరాశలోకి నెట్టిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్లుగా రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, ప్రతి రంగంలో గందరగోళం నెలకొన్నదని వ్యాఖ్యానించారు. జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.బాన్సువాడలో కూడా ఉప ఎన్నికలు జరిగితే పోచారం శ్రీనివాస్ రెడ్డి డిపాజిట్ కూడా కోల్పోతార న్నారు.ప్రజలు ఆయన ద్వంద్వ వైఖరిని అర్థం చేసుకు న్నారన్నా రు .కెసిఆర్ ఆదేశాలతోనే బాన్సువాడ నియో జకవర్గంపై దృష్టి సారించానని గోవర్ధన్ స్పష్టం చేశారు. పోచారం ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు కూడా అర్థం కావడంలేదన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారా నని ఒకసారి,నేను పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్‌కి మరోసారి చెబుతూ అయోమయం సృష్టించారనీ ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు అంజిరెడ్డి,నార్ల రత్న కుమార్, మోచి గణేష్,సాయి బాబా, బోడ రామచందర్,నాయిని మొగులయ్య, గులిపల్లి మొగులయ్య, శివ,గౌస్,సద్దాం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య- నవీపేట్**



నాగేపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల యంచ గ్రామంలో సొసైటీ డైరెక్టర్ లు, స్థానిక రైతులతో కలిసి శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ధర్మాజీ మాట్లాడుతూ. గ్రామంలో గల రైతుల సౌకర్యార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగేపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోస పోవద్దని సూచించారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం లో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో డైరెక్టర్ బ్యాగరి సాయిలు, గ్రామ అధ్యక్షులు సాయిలు, రాజేశ్వర్, దీపక్, చందర్ లక్ష్మణ్, చందర్ లక్షపతి, విజయ్ కుమార్, రాజారెడ్డి, భూమయ్య, నర్సయ్య, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేతగానితనం వల్లే ఈ దుస్థితి

## - అధ్యక్షులు ద్యాగ సరిన్

**సూర్య- నవీపేట్**



పరివాహక ప్రాంతంలో గల 9 గ్రామాల రైతుల పంట పొలాలు వరద ముంపుకు గురై, రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే రైతులు నానా అవస్థలు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ అన్నారు. గోదావరి నది కి వరద పెరగడంతో నాళేశ్వర్ గ్రామంలో కోతకు వచ్చిన పంట పొలాలలో వరద నీరు చేరి కోత కోయలేని పరిస్థితులు ఏర్పడడంతో శుక్రవారం ఆయన స్థానిక రైతులతో కలిసి వరద నీరు చేరిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వరద ముంపు రైతుల ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు కోతకు వచ్చిన వరి పొలాలలో వరద నీరు చేరి వరి కోతకు ఆటంకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం పంట పొలాలు వరద ముంపుకు గురికాగా కనీసం మిగతా వాటినైనా కాపాడేందుకు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరినారు. రాష్ట్రప్రభుత్వ చేతగానితనం, అధికారుల నిర్లక్ష్యం వల్ల వరద ముంపు గ్రామాల ప్రజలు ఇప్పటికీ కోలుకోలేక నానా అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య వేల్పూర్**



మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వ ర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు నేరుగా వచ్చి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించకుండా గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మాణిక్యం, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్ ,మండల సమైక్య అధ్యక్షురాలు సరోజిని ,సిసి మురళి, రాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిసిఓ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సహకార సంఘం అధికారి రామ్మోహన్ సందర్శించి వరి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం వేసిన వరి ధాన్యం బస్తాలను వెంట వెంటనే మిల్లుకు పంపియ్యాలని సెంటర్ ఇన్చార్జికి ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని వారికి సూచించారు.వీరి వెంట మానిటరింగ్ అధికారి రాధిక,సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి,సీఈఓ పెంటయ్య,సెంటర్ ఇంచార్జ్ పురుషోత్తం,రైతులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో..భారీ సైకిల్ ర్యాలీ

**సూర్య కామారెడ్డి టౌన్**




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా.. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం 8:30 గంటలకు పొందుర్తి బైపాస్ స్వాగత తోరణం నుండి కళాభారతి వరకు భారీ సైకిల్ ర్యాలీ ఉంటుందని జిల్లా పోలీస్ శాఖ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో సైకిలి తో పాటు వైట్ టీ షర్ట్ కలిగి ఈ యొక్క ప్రోగ్రాంకు రావాలని పట్టణంలోని యువతులు యువకులు, పుర ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ప్రోగ్రాంను విజయవంతం చేయాలని జిల్లా పోలీస్ శాఖ ఒక ప్రకటనలో కోరింది.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించినట్లు ఐకెపి ఎపిఎం కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్త చెరువు తాండా, కోనసమంధర్ , ఇనాయత్ నగర్, బషీరాబాద్ , గ్రామలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ జి. ప్రసాద్, ఏఎంసి చైర్మన్ నరసయ్య లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం మహిళాల కు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మహిళా సంఘాలకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమ శాతం 17 మించకుండా మైచ్చర్ వచ్చిన వడ్లలను మాత్రమే తూకం చేయాలని తెలిపారు. A గ్రేడ్ రూ. 2389, B గ్రేడ్ రూ. 2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని, రైతులు దళారులకు అమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్, AEO స్వామి, సిసిలు ఏడేల్లి రవి , పీర్య నాయక్, భాగ్య వతి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.